ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవం

ఆదివారం 1-12-1968

వసుధైక భావన

సంస్కృతిలో జాతీయత, అంతర్జాతీయతల సమన్వయం తరచు తీవ్ర చర్చలు తెచ్చిపెడుతూంటుంది. ఒక్కొక్కప్పుడు ఆరెంటినీ పరస్పరం పోటీ పెడతారు. కొందరుజాతీయత అప్రధానమనీ, అంతరించేదనీ అంటారు. మరి కొందరు అంతర్జాతీయత తమ ప్రజల మనస్వాతంత్ర్యంమీద దురాక్రమణ జరుపుతున్నదంటారు. జాతీయతా, అంతర్జాతీయతా ఇంద్రధనస్సులోని రంగులవటివని. వానిలో ఏఒక్కరంగు లోపించినా మొత్తంలందం చెడుతుంది. వానిస్థానాన్ని వేరొకటి తీసుకోలేదు.

అభివృద్ధికాముకులయిన ఆసియా, ఆఫ్రికారచయితలు అనేకానేకసాంస్కృతిక ప్రయోజనాలతో, ధోరణులతో తమతమ సృజనాత్మక కృషి సాగిస్తున్నారు. జాతీయ ప్రత్యేకతలూ, అనన్యమూ వారి స్వభావానికి విరుద్ధం.

హిట్లరు ఫాసిజం అనుసరించే విధానాన్ని ప్రతిఘటించిన సోదర కవులను ప్రశంసిస్తూ, జర్మనుభవి జోహాన్ బెకర్ చేప్పినమాటలే పిరికి వర్తిస్తాయి. "కాదు. ఇతరులు తమపై "పెత్తనం" చేస్తారేమోనన్న భయంతో ఇతరజాతుల వారి సాంస్కృతిక విలువలను, వదిలిపోతూ ని రాకరిం చేటంతగా, జాతీయంగా వారు బలహీన మనుష్కులు కారు" జాతీయ దురహంకారం చూపడం అనేది నిజానికి జాతీయన్యూనతా భావాన్ని చూపడమే. జాతీయ అల్పత్వానికీ, దాసత్వబుద్ధికి అది మారు రూపం. అటువంటిది లేకపోవడమేవారిలోని జాతీయతా స్వభావం యొక్క బలం.

ఈ మాదిరిభావం కొందరిలోవుంది. దానిని చారిత్రక దృక్పథంతో విశదీకరించవచ్చు. వలసప్రభువులు తెరచివుంచిన చిన్నరంధ్రంలోంచి, ఖండఖండాలుగా విక్రృతరూపంలో ప్రపంచ సంస్కృతివారికి చిరకాలంగాఅందుతూ వచ్చింది. దాని ఫలితం అది. ఒక్కొక్కప్పుడు పరిపక్వతలేని అమాయికుడు అది తమ్ము అణచిపెట్టిన వలస యజమానులకు తోడ్పడుతున్నట్లుగా అనిపిస్తుంది. చిన్నజాతులకు చెందిన కొందరు ఆపరిస్థితులలో యూరపియన్ సంస్కృతిని తెలుసుకోవడం వలన జాతీయ విశిష్టతనూ, ప్రజల సృజనాత్మకశక్తి స్వాతంత్ర్యాన్నీ చంపేస్తుందనుకొంటారు.

కానీ మరోధోరణి కూడా వుంది. భారతీయ రచయిత సజ్జాద్ జహీర్ యిలా వ్రాశారు; "నేను షెల్లీ, కీట్స్‌లను చదువుతున్నా. షెల్లీ పద్యసంకలనం నిజంగా పెన్నిధానమే. విప్లవకారుడైన యీ ఇంగ్లీషుకవిని ఆయన బ్రతికిఉండగా గుర్తించలేదు. ఈవేళ కూడా కాలేజీలలో ఆయన సృజనాత్మక రచనలలోంచి విప్లవకర వస్తువు ఇంచుమించు ఏమాత్రమో లేనిభాగాలనే తీసుకొంటున్నారు".

ఆయన యిది వ్రాసింది ఒక బ్రిటిష్ శైలిలోనని జ్ఞాపకం. అందుచేతనే దీని ని బాగా గమనించాలంటాను. సజ్జాద్ జహీర్ రెండు సంస్కృతుల మధ్య స్పష్టమైనభేదం చూపిస్తున్నారు. ఆ ద్వైవిధ్యం ప్రతి జాతీయ సంస్కృతిలోనూ ఉంటుందని లెనిన్ బోధనలు తెలుపుతున్నాయి. ప్రతి జాతిప్రజల మానసిక జీవితంలోనూ ఆ సంస్కృతులు పరస్పర వ్యతిరేకంగా వుంటాయి జాతీయ పరిధిలోనూ. అంతర్జాతీయ విస్తృతిలోనూ అని రెండూ తీవ్రంగా ఘర్షిస్తూనే వున్నాయి.

వెర్వేరు ప్రజాతంత్రయుత జాతీయ సంస్కృతులకు వానిలో వానికిగానీ, వానికీ ప్రపంచ సంస్కృతి పురోగతికీ మధ్యగాని వైషమ్యం ఏమీలేదు. అదో సంఘర్షణకాదు. అదొక పోటీవంటిది. దానిలో ఏఒకరికీ ఓటమిలేదు. అందరికీ లాభమేగాని. ఏమంటే ప్రతి ఒకటీ రెండోదానిని సంపన్నం చేస్తుంది.

మనం ఒకసంక్లిష్టమైన ప్రపంచంలో వుంటున్నాం. జాతీయతను మన్నించే అంతర్జాతీయత జాతీయతాభివృద్ధికి ఆటంకంగాని. అభ్యంతరంగాని కాదని తరచు చూపడమూ, చెప్పడమూ అవసరం అవుతూంది అందుకనే. అంతే కాదు. జాతీయ సంస్కృతి బహుముఖ అంతర్జాతీయ సంస్కృతితో మేళవించడంవలన అది తన ప్రయత్నికశ్వాన్ని చాల స్పష్టంగా చూపడానికి సాయపడుతుంది. దానిలోని నిర్దిష్టతనూ, దాని ముఖ్యలక్షణాలనూ. అంతర్లీనంగా వుండిపోయిన సామర్థ్యాలను వివరించడానికి సాయపడుతుంది.

జార్జియన్ కవి సైమన్ చికోవానీ వివిధ జాతులమధ్య సఫల సహకారం కోసం చేసే ప్రయత్నాలను గురించి వ్రాస్తూ "నీ రెక్కలు నాకియ్యి నా రెక్కలు నువ్వు తీసుకో ఇద్దరం కలిసి అంతరిక్షాలలోకి ఎగురుదాం" అన్నారు. రచయితకు ఆదర్శంగా ఎన్నుకోదగిన మాటలు!

సాహిత్యానికీ ఆధునిక కాలానికీ మధ్య సంబంధాలను గురించి రెండు ధోరణులున్నాయి. కళలకు సంబంధించిన ఆలోచనల పరిణామంలోని రెండు ప్రధాన ధోరణులను అవినిర్ణయిస్తాయి. వానిలో ఒకటి అభ్యుదయకర సాహిత్యం. అది జీవితంతోనూ, సమాజంలోని అభ్యుదయకర శక్తులు సమాజాభివృద్ధికై సాడవే పోరాటంతోనూ సన్నిహితసంబంధం కలిగివుంటుంది. రెండోది అభివృద్ధినిరోధక సాహిత్యం. అది కీలకములయిన సామాయిక సమస్యలనుంచి పాఠకుడి దృష్టిని మళ్లిస్తుంది.

ఈ సమస్యలు రచయితకు ఒక ప్రశ్నను సమ్ముఖపరుస్తున్నాయి. అది తెల్సుకోవలసిన అవసరం అంతకంతకు ఎక్కువవుతూంది. సమాజంలో అతని స్థానం ఏమిటి? జాంబులు వేసి వియత్‌నామ్ భూమిని దగ్ధపటలంచేస్తూంటే నిజమైన రచయిత మిన్నకుండలేడు. చిరకాలంనుంచి బాధలకు గురి అవుతున్న వియత్‌నామ్ ఒక న్యాయమైన ఆశయాన్ని, మర్యాదను స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను పరిరక్షించుకొంటుంది. శాంతికాముక ప్రజలందరిసానుభూతే వియత్‌నామ్ ప్రజలకే. ప్రపంచ దేశాలన్నింటిలోని అభ్యుదయవాదులైనకళాకారులు గొంతు దుర్జేయమైన ఆయుధంలాగ ప్రపంచ ప్రజల చేతిలోవుంది.

అన్ని ఖండాలలోని జాతీయకళలు, సాహిత్యాలూ భవిష్యత్తు సామాజికాభివృద్ధి భావాలతోనూ, కార్మిక ప్రజల విప్లవపోరాటాలతోనూ ముడివడివుంది. అందుచేతనే సోషలిస్టు దేశాలలోని కళా సాహిత్య ఖండాలంటే జాతీయవిముక్తి పంథానూ, అభ్యుదయ పంథానూ చేపట్టిన ప్రజలకంత ఆసక్తి.

అంతర్జాతీయతాభావం జాతీయాభివృద్ధికి ఆటంకంకాదు తన ప్రజలయెడ ప్రేమగల ప్రతి కళాకారుడూ అంతర్జాతీయతా భావాన్ని కరకరంగా, సాహసోపేతంగా పరిరక్షించవలసివుంది. "అంతర్జాతీయత జాతీయతకు విరుద్ధం కాదు" అన్నారు లెనిన్. ప్రపంచాభ్యుదయ సంస్కృతికై సాగించే ఉమ్మడి పోరాటంలో అది ఒక ఆశయం. అందులోనే కళా సాహిత్యాల సత్యంవుంది. సత్యాన్ని కీర్తించడం సాహిత్యపరులైనఅభ్యుదయ వాదులందరికర్తవ్యం. రచయిత తప్పుచేయడానికి వీలులేదు. అతనినీ, అతని మాటనూనమ్మి అతని వెనుక మిలియన్ల మంది అనుగమిస్తున్నారు. ఒకే ప్రపంచమూ, ఒకే సత్యమూతప్ప ఇన్నిలేవు.

ఏదూరూకూడ కళా, సాహిత్యమూ బ్రహ్మాండమయినసామాజిక శక్తులే. రచయితచేతిలో మహోగ్రమైన ఆయుధం వుంది. దాని నాతడు మానవజాతిఅంతటి లాభంకోసం బహు నేర్పుగా వుపయోగించాలి. సాహిత్యమూ, కళలూ రాజకీయాలతో ప్రసక్తి లేకుండా మనగలవనేది వట్టి వ్యర్థమైనమాట. సాహిత్యం జాతీయ పరిధుల్లో రాజ్య సరిహద్దుల మధ్య, దేశీయ అవసరాలను మాత్రమే తీర్చాలంటేకూడా అసంభవమే. స్థూలంగాచూసినప్పుడు కనిపించినట్లుగా గాక, వివిధ జాతులకూ, దేశాలకూ చెందిన ప్రజలమధ్య సంబంధాలు చాల సన్నిహితంగానూ, బలంగా నూ వుంటాయి. బహురూపాలయిన ప్రజా సమాచార సాధనాలు, గోశాన్నం తనూ వలలాగ కమ్మివేసిన ఈనాటి ప్రపంచం, ప్రపంచ పరివ్యాప్తమైన సంస్కృతి ఐక్యతకు ప్రతిరూపం.

తన జాతీయ చరిత్ర అంతరాంతరాలను బాగా పరిశీలించిన నిజమైన కళాఖండం ప్రపంచ ప్రజలందరికీ అధిక సమాదరణీయం అవుతుంది. మానవజాతి ప్రేళ్లు ఒకదానినొకటి పెనవేసుకొని వున్నాయి. ప్రజలంతా సోదరులు.

దేశం యావత్తులోనూ సర్వసాధారణ రూపంలో వచ్చిన సాంస్కృతిక అభివృద్ధితో సంబంధం లేకుండా, సోవియట్ యూనియన్‌లోని చిన్న చిన్న జాతులవారి సంస్కృతి వికసించలేదు. బహుళ జాతీయ సోవియట్ సాహిత్యం యొక్క సాధారణ అనుభవాన్ని ఆధారంచేసుకొని వుండకపోతే ఉత్తరాదిరచయితలు తమ ఉత్తమ కళా సృష్టిచేయగలిగి వుండేవారుకారని నా నమ్మకం.

చుక్చీలలో సోషలిస్టు పరివర్తనలు ప్రారంభమైనప్పుడు చాల మంది అనుమానాలువెలిబుచ్చారు. విద్యవ్యాపించి యూరపియన్ సంస్కృతి ప్రవేశిస్తే నూతనంగాబయలుదేరుతున్న సాంస్కృతిక శక్తులు ఆ చిన్నచిన్న జాతుల ప్రజలను వదలిపోతారని శంకించారు. రష్యన్ భాషను విశేషంగా చదవడం జరిగితే ఏనాటిదో చుక్చీభాష చివరికలు ప్రమైపోతుందనుకొన్నారు. కాని ఈ భయాలన్నీ తొలగాయి. చుక్చీట్ మాతృభాషలో ఏకైటా సాహిత్యప్రచురణ విస్తరిస్తూంది. ప్రజలు తమరిని గురించి కొత్త ఆలోచనలు ప్రారంభించారు. తాము గర్వించవలసినదీవున్నదని గ్రహించారు. ఏ విధమైన వివక్షా చూపకుండా పెద్ద-చిన్న జాతులను సమానంగాచూసే లెనినిస్టు విధానం ఫలితంగా యీ ఆత్మచైతన్యం వృద్ధి పొందింది.

ప్రపంచ ప్రజలందరిలోని అత్యభివృద్ధికరభావాలతో సమ్మిళితమైన సోషలిస్టు భావాలు అంతర్జాతీయం అయాయి వానిలోని ప్రపంచ వ్యాప్తమానవతా భావం దినదినం రుజువవుతూంది. నాగరిక ప్రపంచానికే అవమాన జనకంగా, వియత్‌నామ్ ప్రజలమీదయుద్ధం సాగించబడుతున్న యీనాడు సామ్రాజ్యవాద భావాలలోని మానవతా వ్యతిరేకత ఎన్నడూ లేనంత నిశితంగా బట్టబయలు అవుతూంది.

సామ్రాజ్యవాదులు వియత్‌నామ్‌లో క్రూరయుద్ధం సాగిస్తున్నారు. మధ్య ప్రాచ్యంలోనూ, సమీపప్రాచ్యంలోనూ సంఘర్షణలు సృష్టిస్తున్నారు. అమెరికాలో నీగ్రోలను చంపుతున్నారు. తరుణ ఆఫ్రికా రాజ్యాలలో తెగల మధ్య కలహాలు రేపుతున్నారు. వలస పీడనుంచివిముక్తులయిన ప్రజల సంక్లిష్ట జీవితాన్ని మరింత సంక్లిష్టంచేస్తున్నారు మానవునిలోని క్షుద్రధోరణులను-జాతి భేదాలువంటి వానిని-సామ్రాజ్యవాదం సర్వత్రాతనకు అనుకూలంగా వినియోగించుకొంటూంది.

వీనిని మనకాలపు రచయిత నిర్లక్ష్యం చేయరాదు. తాము పేరుఅనుకోవడంలోని ప్రమాదాన్ని ప్రజలకు చూపాలి. ఇంక రచయితే యీ ఆధికాలపు సహజ భావాలకూ, ఆధునిక యుగపు జాతివాదానికీ జానిస అయితే చెప్పేదేముంది? మానవజాతిని సమైక్యపరచే తమ ఉన్నత కర్తవ్యాన్ని సంపూర్తి చేయడానికిబదులు ఆ రచయితలు మానవజాతికంతకూ సమానమే అయిన విలువను సృష్టించే హక్కు యితరులకు లేదంటారు. తమదే సత్యమూ, సుందరమూనని వాదిస్తారు.

నవ్యగుణాత్మకమైన సాహిత్యం-సోవియట్ సాహిత్యం - ఉద్భవించింది. రష్యన్లు, యుక్రేనియన్లుఉజ్బెకులు, సోవియట్ యూనియన్‌లోని పెద్ద, చిన్నజాతులన్నింటియొక్క సాహిత్యం అది. ఆసియా, ఆఫ్రికా దేశాల రచయితలతో మాట్లాడినప్పుడు విప్లవారంభ కాలంలో మనంతొక్కిన మార్గాలను వారీనాడు పరిక్రమిస్తున్నారనిపించింది ఈమాదిరిగా సమావేశం కావడం, ఒకరొకరి సాహిత్యాన్ని అనువదించుకోవడం, రచయితలమధ్య సరాసరి సంబంధాలు-యిది ఆఫ్రికా, ఆసియా దేశాలలో సాంస్కృతికాభివృద్ధిని పెంపొందించగలవు.

అన్ని దేశాలా, అన్ని జాతులా సాహిత్యకారులు ప్రజానీకంలో సాహిత్యాన్ని బలపరచాలి. శాంతికోసం కృషి చెయ్యాలి. ఏదోశిన్నంగావున్నాడు గనక తన సహోదరుని చంపేసే అప్రతిష్టాకరమైన ఆచారాన్ని నిర్మూలించాలి.

ఆకాశాన్ని అంటే హర్మ్యాలు

నిరుడు మాంట్రియలులో జరిగిన అంతర్జాతీయమహాసభలో ప్రొఫెసర్ మిఖైలోవ్ తనవ్యాసం చదవుతూంటే ప్రతినిధులంతా ఆసక్తి, ఆశ్చర్యముతో విన్నారు.

ప్రొఫెసర్ రెండు కిలోమీటర్లఎత్తు భవనాన్నికట్టడంగురించివర్ణిస్తున్నాడు. అయిదు కిలోమీటర్ల ఎత్తువానినికూడా కట్టవచ్చు నంటాడు. భవిష్యత్తులో, భూమినీ ఆకాశాన్ని ఎక్కడో నడిఅంతరాళంలో కలిపేందుకు ప్రయత్నం నిజంగా అద్భుతమే.

అయితే అదంతా వట్టివూహాగానం కాదు. ఆకాశ సౌధనిర్మాణం అంతకన్నాకాదు. ఆయనవద్ద నిర్దిష్టమైన పథకంవుంది.

ప్రి-స్ట్రెస్‌డ్ కాంక్రిట్ వుపయోగాలనూ, భవిష్యత్తులో వాస్తుశిల్పులకు గల మహదవకాశాలనూ ఆయన వర్ణిస్తున్నారు.

ఆయన వ్యాసం ఎంతోఉత్తేజం కలిగించింది. "సోవియట్ యూనియన్ కాంక్రీట్, ఆర్.సి.సి. సంస్థ"తో కలసి పనిచెయ్యడానికి, సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికి అమెరికా సుముఖత కనబరచింది. ప్యూజీకిఖరంకన్నా ఎత్తయిన 8.8 కిలోమీటర్ల ఎత్తుగోపురాన్ని నిర్మించడంలో జపాను సోవియట్ సంస్థ సహాయంకోరింది.

"సహాయం చెయ్యడానికై మేము ఒప్పుకొన్నాం"- అన్నాడు ప్రొఫెసర్ మిఖైలోవ్.

"ఈ నాడు అన్ని దేశాలలోనూ ప్రి-స్ట్రెస్‌డ్ కాంక్రీట్ ప్రచారంలోకి వచ్చేసింది. కాని దీనిని నిర్మాణంలో మొదట వుపయోగించిన దేశం సోవియట్ యూనియనే".

ప్రొఫెసర్ మిఖైలోవ్‌కీ-ఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్‌లో ముఖ్యంగా ప్రీ-స్ట్రెస్‌డ్ కాంక్రీట్‌లో డాక్టరూ, ప్రొఫెసరూను. ఈశాస్త్రంలోప్రచురించబడిన మొదటి పుస్తకం ఆయనదే. అది 1930లో ప్రచురితమైంది. ఆశాస్త్రవిభాగానికి ఆయన ప్రపంచ విఖ్యాతిపొందారు. ఈశాస్త్రానికి ఆయన చేసిన మహత్సేవకై ప్రభుత్వ బహుమతులు రెండుమార్లు ఇవ్వబడినాయి.

1957లో ఆయన అఖిలరిక్రిన్ ప్రీ-స్ట్రెస్‌డ్ సంస్థ సభ్యులయ్యారు. అనేక అంతర్జాతీయ సభల్లో పాల్గొన్నారు.

"మాదేశంలో అనేక అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నాం. ఆఅంతస్తుల చావడీలు (సీలింగ్) అన్నీ ప్రీ-స్ట్రెస్‌డ్ కాంక్రీట్ పలకలు ఉపయోగించినవే. మాస్కోనుసమీపంలో 588 మీటర్ల ఎత్తుగల, ఒస్టాన్‌కినో టెలివిజన్ గోపురం అలా కట్టినదే. రెండు-మూడు లక్షల ఘనమీటర్లవరకు గండేరాలు, పలకలు, స్తంభాలు మొదలయినవి పారిశ్రామిక భవనాలకు చాలసిన పరికరాలను తయారుచేసే పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు మాకున్నాయి.

భారతదేశంతోసహా అనేక దేశాల నుంచి ఎందరో శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లూ ఆయన ఇన్‌స్టిట్యూట్ నుచూసి, అక్కడున్న నూతన యంత్రాలూ, పనిపద్ధతులూచూసి ఆశ్చర్యపడుతున్నారు.

ఆయనకు పరిశోధనా విషయంలో 30 ఏళ్ళకుపైగా అనుభవంవుంది. 1935లో ఆయన ప్రొఫెసర్ అయ్యారు 1938లో డాక్టర్ అయ్యారు. ఈఇంజనీరు వాస్తుశిల్పిని అన్నీకొత్తఆలోచనలే ఆయన వూహిస్తున్న భావికాలపు గోపురాలకు ఎత్తుపరిమితి లేదేమోననిపిస్తుంది. ఎంతసేపువిన్నా వినాలనేవుంటుంది.

"నేనుమునలివాడిగా కనిపించవచ్చు. కాని బలంగానేవున్నాచురుకుదనం తగ్గలేదు. అందులో రహస్యం ఏమిటో తెలుసా!" అన్నారు నాముఖాన ఆశ్చర్యం గమనించి.

"ప్రతిదినం ఒకటిన్నర గంటలు వ్యాయామంచేస్తా. చల్లటి నీళ్ళలో స్నానంచేస్తా. నేను వాల్రస్‌క్లబ్ సభ్యుడిని ఎరుగుదురా? అంటూ ఆయన నవ్వారు.

ఒక వినోద యాత్రికుల జట్టు నాయకుడుగా ప్రొఫెసర్ వి. వి. మిఖైలోవ్ మద్రాసు వచ్చారు. "సోవియట్ విజ్ఞాన శాస్త్ర సమాజం మా వినోద యాత్రను ఏర్పాటు చేసింది. భారతదేశంలో మేము 11 రోజులు పర్యటించి, నాలుగు రోజులు నేపాల్ వెడతాం" అన్నారాయన.

దేశాన్నీ, ప్రజలనూ చూడడం, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు దర్శించడం. ప్రొఫెసర్లూ, శాస్త్రవేత్తలతో మాట్లాడడం- ఇవీ వారి పర్యటన వుద్దేశాలు. ఇంతవరకూ వారు ఢిల్లీ, ఆగ్రా, జయపూర్, బొంబాయి చూశారు. ఇక్కడినుంచి కలకత్తా, అక్కడినుంచి ఖాట్మండూ వెడతారు.

ఈ వినోదయాత్రికుల జట్టులో 16 మంది వున్నారు. వారంతా శాస్త్రవేత్తలో, విద్యావేత్తలో, ఇంజనీర్లో, వృక్షశాస్త్రవేత్తలో, భూగర్భ శాస్త్రవేత్తలో- ఇంకా అటువంటివారే. "ఇంచుమించు సోవియట్ రిపబ్లిక్కులన్నింటినుంచీ, ఆ రిపబ్లిక్కులోని శాస్త్రవేత్తలలో ప్రథమగణ్యుడన తగినవారుమాతో వచ్చారు"- అన్నారు.

వీరిది మామూలు వినోద యాత్రికుల జట్టులాంటిదికాదు. అంతా విద్యావంతులూ, గంభీరులూను. మద్రాసులో మ్యూజియమ్ చూశారు. మహాబలిపురం వెళ్లారు. ఇతరస్థలాలుచూశారు

"నాకు భారతీయ నృత్యం అంటే ఎంతో ఇష్టం. కళాక్షేత్రం గురించివిన్నావెళ్ళిచూడాలి.-అన్నారు. ప్రొఫెసర్ మిఖైలోవ్, ఆయన యూరపు, అమెరికాలలో ఇంచుమించు అన్నిదేశాలూ చూశారు. ఆయనచూసిన మొదటి ఆసియాదేశం భారతదేశమే.

నిన్ను చేరలేను !

—చిరంజీవి సాబిర్

"నెల్లూరు" స్టేషన్ ముందు మూడు తోవలూ ముచ్చటగా ఉన్నాయి. స్టేషన్ నుంచి ఊపలికి వస్తూనే ఏవైపు నడవాలన్నది. ఆలోచన అదే మొదటి సారిగా నెల్లూరు రావటం. దేనితో సంబంధం లేకండానే ముక్కు సూటిగా నడవటం ఆరంభించాడు.

తడబడే పాదాలూ, ఊగి పోతూన్న చేతులూ, లోతుకళ్ళల్లో జీరవోయిన కాంతి, ఎర్రవారుతూన్న వెంట్రుకల మీద ధూళి, కళా విహీనమైన వదనమూ ఆ మనిషిలో వెర్రిభాగుతనాన్ని సూచిస్తున్నాయి.

ఒకే దీక్షతో నడుస్తున్నాడు...

"చల్లనినీడి, సుడిగుండాలు. భలే మొనగాడు, నిన్నే పెళ్ళాడుతా.., మరో పని లేనట్టు అతికించిన సినిమా ప్రకటనలన్నీ చదువుతున్నాడు.

ఆయన నడకలోని వేగం. చూపులోని బిత్తర దేనికదిప్రమేయంలేకుండా ఉన్నాయి. క్షణం మారుతూన్న ఆయన ముఖంలోని రంగులు, ఆవేదన,ఆశల్ని నింపుకుని ఉన్నాయి. శాపత్రయం హృదయంలో అధికమవుతూంది.

ట్రంకు రోడ్డు అందుకున్నాడు. అదే చూపు! "హమ్‌రాజ్" బోర్డేగ్ ఫిర్ భి అయేంగీ, దిల్ దియా..... దర్ద్ లియా"

తక్కున ఆగిపోయాడు!

అవిడ దుస్తులు విదుల్చుకుంటూ లేచింది. "బ్రూట్!" ఓబిదుడు పాత్రేసి చురచురా చూస్తూ వెళ్లి పోయింది.

పాపం "కామేశం"!!!

పట్టించుకోనేలేదు. కనీసం అవిడ ముఖానికేసి సైతమూ చూళ్లేదు. తిరిగి అదే దోరణిలో నడుస్తున్నాడు. "మీ పవిత్రమైన వోటు శ్రీబాలకృష్ణమూర్తి గారికే ఇవ్వండి, కామ్రేడ్ సంజీవి వర్థిల్లాలి. మంచాకిని, అమూల్యమైన మీ ఓటు అన్నదాత రాజారావుగారికే వేయండి, వేయించండి!"

మీఓటు ఫలానా వారికే వేయండి! వేయించండి అని ఉన్న చోట్లల్లా పిల్లలు చివరి అక్షరం తీసివేశారు. వేయం, వేయించం అన్న అర్థం అక్కడ స్పష్టం అవుతూంది.

జీవితంలో దారి తప్పిన ఏకాకిలా, కామేశం అందిన దారంటా వెళ్ళుతున్నాడు.

ట్రంకు రోడ్డు మీద అంధాక నడిచిన ఒకరిద్దరు కూడ ఇళ్ళకి చేరుకున్నారు. ఎక్కడ ఎవరూ వచ్చే పోయే సూచనలు కన్పించటం లేదు. రోడ్డంతా దీర్ఘదృష్టితో పరికించిన "నాజీవితమూ ఇల్లాగే శూన్యంగా అంధకారమయమై ఉంది" అనుకున్నాడు కామేశం

అంతవరకూ కామేశం తను వెళ్ళవలసిన గమ్యస్థానాన్ని గురించి ఎవరినీ అడుగలేదు, ఈ సమయం వరకూ కాలానే ఆగిపోయాడు కామేశం. "తను వెళ్ళవలసిన స్థలం నలుగురి దృష్టిలో పేయమైంది. నలుగురు కుళ్ళిన వేళ్ళలు నిలచిన స్థలంఅది. పొట్టకోసం ఎన్నో పాపాలు చేసి బ్రతికే కొందరిలో, గుండెనిండుగా అళ్ళవులు

కథానిక

వంటరిగా ప్రచండ కాళ రాత్రికి కావలాదారుని లాగా!

అనంతంలో ఎక్కడో "చుక్క" వెలిగింది, అటు వైపునే కామేశం చూస్తున్నాడు. క్షణంలో తిరిగి ఏనాడో ఆరిపోయిన కామేశం అదృష్టంలాగ చుక్కా ఆరిపోయింది. బరువైన నిస్పృహవొకటి దాని ముసాన పారేసి మనక కాంతిని ఇస్తూన్న దీపాల వైపు చూస్తున్నాడు కామేశం.

దూరం నించి ఎవరో వస్తున్నారు- ఎవరూ లేని అనాథ మల్లే! కామేశం రెండు అడుగులు ముందుకు సాగాడు.

దీపం కాంతి క్రింద ఆగిపోయింది ఆమె. కామేశం నిలుచున్న వైపు వింతగా చూస్తూంది.

కామేశం మరి కాస్తా ముందుకు నడుస్తున్నాడు. అతని హృదయంలో ఎలాంటి భావాలూ లేవు. కేవలం తనకు కావలసిన "ఆమె"ని గురించి అడగాలన్న అసక్తితో అడుగులు వేస్తున్నాడు.

ఆమెకామేశాన్నిగమనించిచూసింది. ఆనడకని. ఆ ఆకారాన్ని తాను చూసినట్టు, ఆ వ్యక్తితో తనకు అవినాభావ సంబంధం ఉన్నట్టు ఆమె మనసులో స్ఫురిస్తూంది. అవ్యక్తితో ఎంతో చనువుగా మెలిగింది. ఏదో ఆత్మీయత వాళ్ళిరువురి మధ్య చాలా కాలంగా నాటుకుని ఉంది. ఆవునాడులు ఇంతవరకూ పటిష్టంగాఉన్నాయి. ఇప్పుడూ ఆత్మీయత హృదయాంతరాల్లో వెలుగుతూంది.

కామేశం దీపం క్రింది చేరాడు. ఆయిన్ని సాంతం చూసింది ఆవిడ,

"కామేశం..." అంటూ సమీపంలోకి వచ్చినది.

"కామేశం, ఈవేషంఏమిటి"అంది.

"తెలిసే అడుగుతున్నావా. సుశీలా?" సుశీల కన్నీళ్ళకి జవాబుగా కామేశం కంటనీరు చిమ్ముతున్నది.

"వద్దు, కామేశం, నాకోసం నువ్విలా గైనా తనతో మాట్లాడాలని ఎన్నో రాత్రి, కూటికోసం శరీరం అమ్ముకుని అనాదరంగా నలుగురు బ్రతుకుతూన్న స్థలం"

చుట్టూ చూస్తున్నాడు కామేశం కంటికి అందిననంత దూరం ఎవరూ కన్పించటంలేదు.

ట్రంకు రోడ్డంతా మూగవోయి ఉంది. ప్రశాంతంగా ఉంది. వెన్నల లేదు. చంద్రుడు అసలు రానే లేదు. గాలి వీచటం లేదు. పక్షులు కూయటం లేదు. సర్వత్రా నిశ్శబ్దం.

ఆకాశం రాత్రిని కౌగలించుకోవటం చూడలేక నక్షత్రాలు కళ్ళు మూసుకున్నాయి.

దీపాలకి అంతగా కాంతి రావటం లేదు. అంతవరకూ నిగ నిగ లాడి అప్పుడే కమకు తీస్తున్నట్టుంది

అకాల అమావాస్య!!!

నీకటిలో నిలుచున్నాడు కామేశం అయిపోవటానికి వీల్లేదు. నీజీవితం చల్లగా గడిచి పోవాలి" సుశీల కామేశం శరీరం నుంచి వేరవుతూ అంది.

"సుశీలా? నాకు తెలవకుండా, యిలా ఎందుకు వచ్చేశావు?"

సుశీల మౌనంగా తల దించుకుంది.

"నాకు తెలుసు, సుశీల్లా, నేను నిన్ను మోసం చేశానని నువ్వు పారిపోయావు"

కాదు కామేశం నామూలంగా నీ జీవితం నాశనం కావడానికి వీలు లేదు. అంచేతనే నేను వచ్చేశాను. మాసిపోయిన మనిగుడ్డలాగా నువ్వు బ్రతకరాదనే నేనుఇలా వచ్చేశాను. కామేశం వాకు కావలసింది నీకన్నా వేరొకటి వుంది. అదే నీభవిష్యత్తు "సుశీల వెక్కి వెక్కి ఏడ్వటం ఆరంభించింది.

నీవు తొందర పడ్డావు, సుశీలా. నీవు లేకుండా నేను క్షణమైనా మంచిగా బ్రతకలేను."

"కామేశం! నేను నిన్ను చేర్చి అర్హత కోల్పోయాను. ఒక నాడు చేసినచిన్న తప్పు కారణంగా నేనునిన్ను చేరలేను"

"సుశీలా! అంత మాట అనకు...

"నన్ను చెప్పనివు. కామేశం.కొన్ని నెలల నుంచి నామనసులో దాచుకున్న కుళ్ళునంతా చెప్పనివ్వు" సుశీల క్షణం ఆగి చెప్పింది. "కామేశం: ఇప్పుడు నేను నేను కాదు. నన్ను ఇక్కడి వింత పశువులన్నీ అనుభవించాయి. ఎందుకో కాదు. పిడికెడు కూడు కోసం. పిడికెడు కూటి కోసం నేను చేసిన పాపాలన్నింటినీ ఎందరో ఉపయోగించుకున్నారు- పాపాల పైన కవితలు అల్లికొందరూ, కథలు రాసి కొందరూ, పాఠాలు నేర్పిన కొందరూ, కన్నెత్వం చెడని మరికొందరూ"

"కామేశం! నారక్తంలో చీడ పురుగులు పాకాడుతున్నాయి. నా శరీరం అణువణువూ మలినంతో నిండిపోయింది. నాఅధరాలు ఎంగిలి విస్తర్లయినవి నా శరీరం పావనమై పవిత్రతతో పునీతంచెయ్యబడింది.

"కాని కామేశం, నీకోసం మిగిలిన మనసుమాత్రమే నాదరగ్గిర పవిత్రంగా మిగిలి పోయింది అది నిన్ను చేరగలదు. కాని నేను నిన్ను చేరలేను, నన్ను....."

కామేశం మనసు అనంతంలో ఎగిరిపోయింది. గతం గీసిన చిత్రాల్లాగ అతని కళ్ల ముందు కదులు తూంది"

* * *

పరీక్షలు పూర్తయి కాలేజీకి సెలవలు రావటం తడవుగా ఇంటికి పరిగెత్తాడు కామేశం. మోసినంత వరకూ మోసి, తన కలలకు రూపకల్పనలు మలచుకొన్న అమ్మ కోసం కాదు. తన కొడుకే లోకానికి వెలుగని మురిసిపోతున్న నాన్న కోసం కాదు-

నవ్వే కళ్లతో, నవ్వించే అందంతో, గులాబీ రేపాల్లాటి పెదాలతో, తనువు నిండా ఎలవులు నింపుకుని, తన చుట్టూరా యువకులను ఆకర్షిస్తూన్న సుశీల కోసం!

తనని తదేకంగా చూస్తూ, ఎలాగైనా తనతో మాట్లాడాలని ఎన్నో రోజులుగా తపన చెందుతూన్న సుశీల కోసం!

సుశీల ఇంటి చుట్టూ అందమైన కుర్రకార్లంతా ముసురుకొని ఉంటారు కామేశమూ వాళ్ళ జాబితాలోని వాడే అయినప్పటికీ అతనికి ఒ ప్రత్యేకత ఉంది. అందరి కేరాఫ్ అడ్రసు సుశీల ఇంటి మునుపు బడే, కామేశానికి ఎదురిల్లు!

ఈ రోమియో అందరూ ఆ రోడ్డు పేరు మార్చి వేశారు. ప్రేమ్ నగర్ కాస్తేని సుశీలా నగర్ అని పిలుస్తుంటారు. ఈ హీరోలు అంతా సుశీల ఒకుమానాలు అందుకున్న వాళ్ళే!

...పాపం! కుర్రాళ్ళు!!

"యక్తులు పన్నే భక్తుల బ్రతుకులు కుక్కలు చించిన విస్తటాకులు గదరా సుమతీ!" అన్నట్టు, పాపం, బ్రతుకు చిరిగినా అతికించు కున్నారు.

కాని కామేశం విషయంలో అలా జరిగిందికాదు. గబుక్కున అతుక్కుపోయాయి వాళ్ళ మనసులు అయినా ఒకవాడు కూడా మాట్లాడుకునే అవకాశం దొరకలేదు. అందుకొరకే ఇరువురూ ఎదురూచూస్తున్నారు. ఎప్పుడూ ఏదో ఒక ఆటంకం వస్తూనేవుంది!

మిగతా కుర్రాళ్ళని గురించి కాస్తా చెప్పాలి వాళ్ళకి పనీ-పాటా ఏదీ లేదు. చదువు వుంది. కాని కాలేజికి చాలా దూరంగా ఉంటారు వాళ్ళు. వీళ్ళ కారణంగానే సుశీల చదువు మానేసింది. అందువల్ల వీళ్ళు కాలేజికి చాలా దూరంగా ఉంటున్నారు. కేరాఫ్ సుశీల అడ్రసు దగ్గిర వీళ్ళమకాం. వాళ్ళకి "చదువు" అంటూన్నా, బిలవ్ యూ, ముద్దిస్తే ఏ

నిన్ను చేరలేను!

(శివ పేజీ తరువాయి)

కామేశం కళ్లు ఆటలుచేసి చూస్తున్నాడు.

సుశీలా! ఓహ్ మైగాడ్ థాంక్స్ కర్ యువర్ గ్రేట్ కైండ్‌నెస్!

కాని కామేశం నోరు మూసుకపోయింది. గొంతు పెకలి రాలేదు.

"హల్లో కామేశం. పరీక్షలు బాగా రాసేవా?" అంది సుశీల,

"ఇంకా...ఆడగాలా...కొండు... పేపర్లలో నీ బొమ్మ ముందు గీసి, తరవాత రాశాను. బ్రహ్మాండంగా వచ్చిరింది." కామేశం గొంతు ఆతురతతో నిండిపోతుంది. బహుశా ఈ లోకంనుంచి కిటు వైపుకో తెలుతున్నాడు.

"ఏమిటి బ్రహ్మాండంగా వచ్చిరింది?"

"నీ చిత్రం!"

"ముందుకు వడినట్టే..."

"అంటే....."

"నా చిత్రం గీస్తూ కూచున్నావా, తరీక్ష రాసేవా?"

"రెండూ సమాంతరం వంధాలో నడిశాయి."

"ఇంతకీ పాసయ్యే నమ్మకం..."

"వుంది. మనం తప్పితే కాలేజీ మొత్తం గోవించా!"

"తమాటలు కాదు కావల్సిందేదో తేలకలు కావాలి."

"రేపు తెలిసిపోతుందిగా".

"అదీ చూద్దాం!"

కామేశం ఇంటికలువు శబ్దంవచ్చింది కిటికీ రెక్క "గుడ్ నైట్" తెవుతూ మూసుకుంది.

"ఎవరది?" అంది లోపలినుంచే కామేశం తల్లి.

"నేనమ్మా..." కామేశంగుండె వరి గెళ్తుతూంది.

"ఎవరితోమాట్లాడుతున్నావయ్యా" అంది తలుపు తెరచి.

"ఎవరితో కాదమ్మా, డ్రామా డైలాగులు వల్లిస్తున్నా!"

కామేశం లోపలికివచ్చి "అంతమాట అనటానికి నీకు కోరెలావచ్చింది. కనీసం శాస్త్రామర్యాదఅయినా అక్కర్లేదూ? తలుపులు తెరవకుండానే కోరు చేసుకుంటావా? ఏ.....మాట్లాడవ్?" అన్నాడు.

కామేశం తల్లి కోరు తెరిచేసి వింతగా చూసింది.

"ఏవిట్రా అది?" అంది.

"ఏ..... అలాకనిరినట్టు మాటాడకావ్? ముందు మర్యాద నేర్చుకుని తర్వాత మాట్లాడు!" కామేశం ఒకే ధోరణిలో చెవుకుపోతున్నాడు.

"కామేశం! ఏవిట్రా?" ఆశ్చర్యంగా అంది తల్లి.

"డ్రామా డైలాగులమ్మా. నేను మొన్న కాలేజీలో డ్రామా వేసాను. అదే జ్ఞప్తికి వస్తేనూ ...."

"అంతేకదా!" అనిడ చల్లగా నిట్టూర్చింది. "ఇంతకీ పరీక్షలు బాగా రాసేవా?"

"దానివిషయం నీవు అడగకూడు. నేను చెప్పరాదు. నేను ఎప్పుడయినా తప్పివుంటే కదూ అమాట!"

షర్టు పీకుతూ మెల్లగా తప్పుకున్నాడు కామేశం.

అర్థాత్రి కామేశం కంటికి నిద్దరలేదు పట్ట రాసంత ఆనందం వచ్చేసింది. ఆగ నిస్వనంత ఉత్సాహం ఉబుకుతూంది. ఆవేశం పరుగుతీస్తూంది. మనసు మనసులో లేదు. ఎటో రెక్కలుకట్టుకుని ఎగిరిపోతూంది. మస్తిష్కం ఉడికిపోతూంది.

సుశీల మొదటిసారి ఇంత చనువుగా మాట్లాడటంవల్ల కామేశం ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నాడు. వళ్ళు తెలవటంలేదు. తనకుమించిన అందగాడు లేడన్న భావన కలుగుతూంది.

"అదృష్టం అంటే తనది"!

"కోరి తెచ్చుకున్న సుశీల శేవు తనకు భార్యగా వస్తే తన కుటుంబం ఎలా ఉంటుంది?"

"అందంగా తనను నవ్విస్తూ ఆమె ఇంట్లో తిరుగుతుంటే ఆనందంగా ఉండదూ"?

"అవిడపంచన తనుచేరి ముద్దూ—ముచ్చటగా తనుచెల్లించాల్సిన ముడుపు కాస్తా చెల్లించిపెస్తే?

"అలా నడిరోడ్డుమీద నడుస్తూ నవ్వుతూ వెళుతూంటే లోకం అంతా తమనే చూడదూ"?

"చల్లని రాత్రుల్లో వెచ్చగా ఆవిడ కౌగిట్లో కూడిపోతుంటే- ఎలావుంటుంది"?

కామేశం మనకు దూరంగా పోతున్నాడు. వాస్తవం కాని ఆలోచనా—ఇటు కామేశం!

తల్లారింది అదేపనిగా కోడికూసింది. కోడికూసిందంటే సుశీల లేచి ముగ్గు వేయటం అని అందరి నమ్మకం.

కామేశం ఇంకా మేడలుకట్టుకుంటున్నాడు. అంతస్థుపై అంతస్థు. దాని మీద మరొకటి. అంతులేకుండా ఆగడం లేకుండా కడుతూనే వున్నాడు.

ఉదయం ఎనిమిదిగంటలు అయింది. కామేశం అన్నీ ముగించుకున్నాడు. బయటికి లేచాడు. సుశీల ఇంటిచుట్టూ చేరిన ఆరాధకుల్ని తనివితీరేదాకా చూసి, సానుభూతి సూచించే నిట్టూర్పు విసిరి, జీవిత లో మొదటిసారి ధైర్యం చేసి సుశీలవాళ్ళ గార్డెన్ లో పడి వెళ్ళాడు.

పువ్వు ఆకర్షించుకోవాలని క్రమశాలు పడుతున్న వృథాప్రయాసజాలి కలిగిస్తూంది వాటి అమాయకత్వం చూసి నవ్వుకున్నాడు.

వరండాక్రింద సుశీల పత్రిక చదువుతూంది. ఆవిడ పిరుదులుకాటిన జడ. సరికొత్త యవ్వనాన్ని పులుము బంతిపూలు. లాలిత్య పూర్ణ పదనంలో కలువ కన్నులు. మల్లెమొగ్గ ముక్కు. పిడికెడు సరిపోలని నన్నని నడుమూ ఏకదృష్టితో చూస్తూ నిలుచున్నాడు.

సుశీల జాన్న నీ శారామయ్య రిచెన్యూ యిన్‌స్పెక్టరు. ముసలాళ్ళు పెట్టిపోయింది తోలెడంతఉంది. చెప్పుకు రాబాలంటే బాళ్ళబంగళా కర్నూలులో కెల్లా వాటంగావుంది అనాలి. నిత్యవతుడు కావటంవల్ల ఒకవిధంగా గడ్డుతోటలో నడుస్తున్నాడు సీతారామయ్యగారు. ఆయన పేరుకు పట్నంతో సద్దణిగి పోతుందిఆయనభార్యఅంతేఅయ్యగారు అణగి పోతారు—

ఆంచేత ఆరాధకులని, ఇంటిచుట్టూ చేరి, అల్లరిపట్టిస్తూన్న తూనీగలని తరిమివేసే ప్రయత్నం చేయలేకపోయాడు.

కామేశం చూస్తున్నాడు.

సుశీల పత్రిక చదువుతూంది.

"ఏవిటి కామేశం, ఇంత పొద్దుటే రాకా?"

"ఊఁ...ఆఁ...పత్రికకాస్తాఇస్తే..."

కామేశం పదాలు తడుముకోవటంలో పడ్డాడు.

"టెస్ట్ ఎ మినిట్" సుశీల లోపల్నించి వచ్చి పత్రిక తెచ్చి యిచ్చింది.

"అరగంటలో యిచ్చేస్తాను".

"ఇవ్వకున్నా ఫరవాలేదు".

"థాంక్స్"

"మెన్‌షన్ నాట్"

తర్వాత మాట్లాడవలసింది తెలవ లేదు. కామేశం తలదించి నిలుచున్నాడు

బయట ఆరాధకులు నానా హంగామా మొదలెట్టారు. గోల చేస్తున్నారు. విసుగ్గా బయటికి వచ్చేశాడు.

వెటకారంగా చూస్తూ వెళుతూన్న కామేశాన్నిచూసి. మండిపడ్డారు వాళ్ళంతా!

"విలన్స్" కామేశంమనసు అరచింది.

"కోమియోగారికి మా జోహార్లు" ఒకతని కేక.

"ఓహ్, రామారావు...కాదు వాగేశ్వరరావు కాదుకాదు సరికొత్తనటుడు విటుడు కామేశంగారు!" మరొకరి ఉవాచ.

"వి ఆర్ ఆల్‌సో యువర్ ఫ్రెండ్స్" ఇంకొకని అరుపు.

తల వంచుకుని వెళ్ళిపోతున్నాడు కామేశం!

పత్రిక తెరచిన కామేశంచేతికి ప్రేమలేఖ తగిలింది. మనకూ అనూహ్యంగా ఓ అమ్మాయి ప్రేమలేఖ అంటిస్తే ఎలా వర్ణనతో ప్రమేయంలేని ఆనందంతో అనిర్వచనీయంగా ఉంటుందో అదే పరిస్థితిలో ఉన్నాడు కామేశం. అందులోని నాలుగు ముక్కల్ని నిమిషానికి రెండేసి సార్లుగా ఓ పదిమార్లు చదివేశాడు.

"కామేశం ఈరోజు నేను సినిమా కెళుతున్నాను. అదీ వంటరిగా. నీవు చాంద్ టాకీస్‌వద్ద కలుస్తావుకదూ;" దాని సారాంశం యిది.

ఆరోజు సినిమా టాకీసువద్ద ఇద్దరూ కలసుకున్నారు. వారికి విమల అభిమానమల వర్ణవేషణ లభించింది.

మరుసటిరోజు రవిప్రకాశ్ హోటల్లో కలుసుకున్నారు!

మూడవరోజు నేకాశీ పార్కులో కళ్ళుకళ్ళు కలిసినవి.

నాలుగవరోజు తుంగభద్ర జనుకతిన్నెల ప్రక్క.....పదిహేనవరోజు హంద్రీ వంతెనప్రక్కన..... ఇరవైనొకటోరోజు కె. సి. కెనాల్ ఫ్లాట్ దగ్గిర..... నెలవల చివరిరోజు జగన్నాథం గట్టుమీద ఒకరినొకరు కలుసుకున్నారు.

కామేశం పెళ్ళి చేసుకుంటానని ఎప్పుడో వాగ్దానం చేశాడు.

గట్టుమీద సుశీల కామేశం కాళ్ళవద్ద కూచుని గోళ్ళు గీరుతూంది.

ప్రక్కనే సెలయేరు పాట పాడుతూ ప్రవహిస్తూంది, చల్లగాలి వెచ్చదనపు తావత్రయాన్ని అడికంచేస్తూ చల్లగా తప్పుకుంటూంది. గాలికి కదులుతూ క్రోటన్ మొక్కలు పీడ్కోలు గీతిక వినిపిస్తున్నాయి.

అమాంతం సుశీల కామేశాన్ని చుట్టి వేసింది.

కామేశం చేతులు ఎటో కదలాడుతున్నాయి.

"నేను "తల్లి" నయిపోతానేమో సుశీల కామేశం చెవిలో గుస గుసగా పూదింది.

"అంతకు మునుపే మనం ఒకటైపోతామ్" సాంత్వనం పలికాడు కామేశం.

చకోరం కూస్తూంది!

ఇటు చంద్రుడు కలువమీద వెన్నెల జల్లు కురిపిస్తున్నాడు.

ఇటు చకోరం-ఇటు ముద్దుల వర్షం!

"నువ్వు వెళ్ళిపోతే ఎలా గడుస్తుందో?

"నెల తిరిగేసరికి దసరా నెలవలకి వచ్చేస్తానుగా?"

"మీ ఫలితాలు ఎప్పుడు వస్తాయి."

"ఏమో? కాలేజీ తెరచినా రాలేదు మరి."

"రేపు ఎప్పుడు వెళతావు?"

"రేపు కాదు, ఈ రోజు రాత్రి వదిగంటలకి."

"నేరుగా గుంటూరు కేనా?"

"అవును."

"చీకటి పడింది. మనం వెళదామా?"

"అలాగే!"

సుశీల కామేశం కదిలారు.

గట్టుమీద పావురాళ్ళు అరుస్తున్నాయి అక్కడక్కడా క్రోటను మొక్కలపైన మిణుగురులు మెరుస్తున్నాయి - ప్రియులకు దారి చూపటానికన్నట్టు. నిశీధి ఆగకుండా పరిగెత్తు తూంది. దానివెడిలో కామేశం. సుశీల! నన్నాయి పాటలాగా వెనకకీచురాళ్ల రాగాలు వినవస్తున్నాయి.

* * *

దసరా పరీక్షలాని రాని కామేశం మరో వాత్సల్య పరీక్షలు రాసేకర్నూలు వచ్చాడు. గుమ్మంముందు నిలుచుని కేకపెట్టాడు.

ముమపటిలాగా కిటికీ రెక్క తెరచుకోలేదు. గదిలోపల దీపమూ వెలగలేదు.

నాలుగవసారి కాపాలని గట్టిగా అరిచినాడు, డాబామీద లైటు వెలిగింది. కామేశం అటు ఆతృతగా చూసాడు. ఓ తల తొంగిచూసి వెళ్ళిపోయింది. తిరిగి డాబా మెదటిలాగే యామినితో మాటాడం ఆరంభించింది.

కామేశం నిరాశతో తల వాల్చాడు. కామాక్షమ్మ తలుపు తెరవగానే అడిగాడు కామేశం.

"అమ్మా! ఎదురింట్లో వాళ్ళు ఈ వేళకి చడీ - చప్పుడూ లేకుండా నిద్దర పోతున్నారేమిటే?

"మానమర్యాదలుకాస్తమంట కలసి పోయాక, చడీ ఏమిటి? చప్పుడు ఏమిటి?"

"అంటే..... .."

"మనకెందుకు లేరా, ఆవి విషయాలన్నీ....."

"చెప్పమ్మా. ."

"నడివీధిలో వాళ్ళ ముసాన ఉమ్మి వేశారా!"

నిలువెల్లా వణికిపోయాడు కామేశం. అతని మనసు చంచల మైపోయింది.

"ఇప్పుడు వాళ్ళమర్యాదకి లోటేమిటమ్మా? కావలసినంత ఆస్తి వుంది. నలుగురిలో మాటిచెల్లే వలుకుబడివుంది. నలుగురికి దానంచేసే మనసు వుంది. నలుగురిని పోషించే స్తోమతవుంది. కూతురు బి. ఏ. వరకూ చదువుకుంది....." వలుకులు అక్కడక్కడా ఆగుతూ వస్తున్నాయి.

"కూతురు బి. ఏ. చదివి లాభం ఏవిట్రా? చదివిన చదువులన్నీ సాంఘిక పరచుకోవాలిగాని విధినడక లేచి పోవటమా? అయ్యో..... అబ్బ... అయి నా అవన్నీ మనకెందుకులే నాయనా....."

కామాక్షమ్మ చెబుతూన్న మాటలు కామేశానికి వినరావటంలేదు. అతని కళ్లు వైర్లు కము,తున్నంతగా ఫీలవుతున్నాడు. తన పొరబాటు నిండు జీవితాన్ని బలిగొన్నట్టని పిస్తూంది.

కామేశం గదిలో మతిపోయిన పాడి లాగా తిరుగు తున్నాడు. అర్ధరాత్రి దాటినా కంటిమీద కునుకు లేదు. మనసుకు శాంతిలేదు. ఎవరో గుండెల్లో బాకులతో కెలుకు తున్నట్లనిపిస్తూంది.

"తన గుండెల్లో బాకులతో కెలుకుతున్నది ఎవరోకాదు. తనకోసం సర్వం అర్పించిన సుశీల. సుశీల! సమాజానికి జడిసి పారిపోయిన సుశీల! తన ప్రియుని పేరుకు మచ్చరాకుండా వెళ్ళిపోయిన సుశీల! ఆవిడ విషయం తను అమ్మతో చెప్పివేయాలి...కాని... తన కోసమే ప్రాణాలర్పించే అమ్మ...కాదు. కాదు. సుశీలని తీసుకొచ్చాకనే అమ్మతో అంతా చెప్పివేయాలి. ఎల్లుగైనా సుశీలని తీసుకురావాలి. హేయంగా చూసిన సమాజం ముందు సగర్వంగా నిలబెట్టాలి. నలుగురిలో తనూ తల ఎత్తి బ్రతక గలిగేలా చేయాలి!"

ఇదమిత్థంగా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాడు కామేశం.....

కామేశంకళ్ళు చెమ్మగిల్లుతున్నాయి. గతం అతనినుంచి దూరంగా అందకుండా పోతూంది.

సుశీల చెప్పుకుపోతూంది. "కామేశం! నేను ఎందుకు బ్రతుకుతున్నాను అంటావేమో? దానికి కారణం ఒకటి ఉంది. ఆనాడు మన ప్రేమచిహ్నాంగా మిగిలిన మన బాబు కోసం. బాబు నిన్ను చేరగలడు. కాని నేను నిన్ను చేరలేను. కామేశం! పొద్దు వాలిపోకముందే మనం మేల్కోవాల్సింది. కాని జీవితంలో ఓడిపోయాం. నేను నీకు దూరంగా ఉండాలనే కోరుకుంటున్నాను. నేను నీకు చేరువ కాలేను. తతఅర్థాత కోల్పోవటానికి కారణం నువ్వే!" సుశీల చెప్పుకుపోతూంది. "క్షమించు కామేశం నేను నిన్ను చేరలేను!"

కామేశం పళ్ళెం తలదాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తూంది సుశీల, కామేశం మూగవానిలా మౌనంగా ఉన్నాడు.

సెల తల వారుతూంది. మబ్బులు విడిపోతున్నాయి. మొదటికోడి పని కట్టుకుని కూస్తూంది.

కామేశం బాబుని బుజాన వేసుకుని వెళుతున్నాడు. నీవెంటే నేనూ అంటూ కామేశం లేతనీడ వెనకనే నడుస్తూ ఉంది.

సుశీల అశ్రుపూరిత నయనాలతో చూస్తూఉండిపోయింది.

సంగీత నాటక అకాడమీ దశాబ్ద ప్రగతి

1952 సంవత్సరం మే 31వ తేదీన భారత ప్రభుత్వం సంగీత నాటక నృత్య కళలను ప్రోత్సహించడానికి ఒక జాతీయపరిషత్తుమనఏర్పాటు చేసింది. ఈ పరిషత్పర్యవసత్య సమావేశము 1958 జనవరిలో రాష్ట్ర ప్రభుత్వాలను కూడ ఇట్టి సంస్థలను నిర్మించి కళావిస్తృద్ధికి తోడ్పడవలసినదిగాసూచించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ అనంతరం మన రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు ద్వారా 1957వ సంవత్సరం నవంబరు 18వ తేదీన ఈ రాష్ట్రసంగీత నాటక అకాడమీని నెలకొల్పింది, 75 మంది సభ్యులుగలజనరల్ కౌన్సిలును దాని నుండి 14మంది సభ్యులు గల కార్యవర్గాన్ని నియమించింది.

సంగీత నృత్యనాటక సినిమారంగాలలో కళాభివృద్ధికి తగు ప్రోత్సాహమివ్వడానికి ఆయా రంగాలలో వివిధ రూపాలలో సేవచేసే వారందరికి ప్రాతినిధ్యం కల్పించి అకాడమీని రూపొందించామని, విశాలాంధ్ర అవతరణకు పూర్వం హైదరాబాదు ప్రభుత్వం ఒక సంగీత నాటక అకాడమీని ప్రారంభించినదని, ఈ అకాడమీ, ఒక విధముగా పూర్వపు అకాడమీ పునర్వ్యవస్థీకరింపబడిన విస్తృతస్వరూపమని ముందు సంగీత నాటకాది కళలకు సర్వతోముఖ వికాసానికి అకాడమీ తోడ్పడగలదని తాము విశ్వసిస్తున్నామని విద్యాశాఖామాత్యులు శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు అన్నారు.

పెద్దల ఆశీస్సులతో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యకర్తలు, సర్వసభ్యుల యొక్క ఉత్సాహంతో దినదిన వికాసాన్ని పొందుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రమున సంగీత, నృత్య, నాటక రంగముల అభివృద్ధికి అవిరళ కృషి అరుపుతున్నది.

రాష్ట్రములో వివిధ సంస్థలు, వ్యక్తులు కళారంగాలలో చేసిన సేవను తెలిసికొనుటకుగాను ప్రారంభమునే అకాడమీ సర్వే కార్యక్రమమును తలపెట్టింది. మూడు ప్రాంతములందు ఇందుకు అకాడమీ నియమించినముగ్గురు పరిశీలకులు సత్వియర్లు ఈ కళల అభివృద్ధికి కృషిచేస్తున్న సంస్థలు, కళాకారులు. బృందాలు ఎక్కడెక్కడ ఉన్నవి. ఎన్నెన్ని ఉన్నవి మొదలగు సమాచారమును సేకరించారు. ఇరువది జిల్లాలలో సేకరించిన ఈ సమాచారమును "ఆంధ్రప్రదేశములో సంగీత నృత్య నాటక కళలు" అను పేరుతో అకాడమీ ఒక గ్రంథమును ప్రచురించింది.

సునూరు రెండు దశాబ్దముల క్రింద ఉమ్మడి మద్రాసు ప్రభుత్వము నియమించిన నాటక పునరుద్ధరణ సంఘము అప్పటికి మద్రాసు రాష్ట్రములోగల తెలుగు జిల్లాలలో పర్యటించి, నాటక రంగ పరిస్థితిని పరిశీలించి, సమీక్షించి ప్రభుత్వమునకు ఒక నివేదికను సమర్పించింది. రంగస్థల పునరుద్ధరణకు ప్రయోజనకరములుగానున్న ఆ సంఘ సూచనలుగల నివేదికను అకాడమీ ప్రచురించింది.

కూచిపూడి నాట్య సదస్సు

1958లో భారతీయ నాట్యకళను గురించి ఢిల్లీలో ఒక గోష్ఠి జరిగింది. ఆ సదస్సుశాస్త్రీయ నృత్యములను గుర్తించడంలో కూచిపూడి నాట్యమునిస్మరించుటచే ఆంధ్ర నృత్య రంగంలో తీవ్రమైన అసంతృప్తి కలిగింది కూచిపూడి నృత్యము కూడ శాస్త్రీయమైనదని నిరూపించుటకు 1959 ఫిబ్రవరి 28 న మార్చి 1వ తేదీలలో హైదరాబాదులో అకాడమీ కూచిపూడి నాట్య సదస్సును నిర్వహించి ఈ రంగంలో కృషిచేసిన పెద్దలను ఈ సదస్సుకు ఆహ్వానించింది. అప్పటి విద్యాశాఖా మంత్రి శ్రీ ఎస్.బి.సి పట్టాభిరామారావు ఈ సదస్సును ప్రారంభించారు. అధ్యక్షత వహించిన అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్.వి రామకృష్ణరాజు సదస్సులో పాల్గొన్న ప్రతినిధులను. కూచిపూడి నాట్య శాస్త్రీయతను,విశిష్టతనుచాటుటకు తోడ్పడవలసినదిగా కోరారు, ఆచార్య విస్సా అప్పారావు,శ్రీపుచ్చా వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, డాక్టర్ మాగేమండ రామారావు, శ్రీసి.వి వి. ఆర్. ప్రసాద్, శ్రీ ఏ. శాండవకృష్ణ, శ్రీ బంధాకనక లింగేశ్వరరావు, శ్రీ లంక సూర్యనారాయణశాస్త్రి, శ్రీనటరాజ రామకృష్ణ సోదాహరణంగా వ్యాసాలను చదవి కూచిపూడి నాట్యం అన్ని విధముల భరతమని నాట్యశాస్త్రమును అనుసరించిందనీ అందువలన మొత్తం భారతీయ నృత్య కళావలెనే సంపూర్ణంగా సశాస్త్రీయమనీ, నిర్ణయించారు. ఈ విధంగా నాట్య సదస్సు తీర్మానం కూడా చేసి ప్రచురించినది.

సదస్సున వ్యక్తపరచిన అభిప్రాయాలకు అనుగుణముగా కూచిపూడి నాట్య శిక్షణకు కూచిపూడి గ్రామములో ఒక కేంద్రం స్థాపించడానికి పథకమును రూపొందించి, కేంద్ర సంగీత నాటక అకాడమీ సహాయంతో దానిని అమలు పరచడం జరిగింది. దాని ఫలితమే ఇప్పుడు కూచిపూడిలో శ్రీ సిద్ధేంద్ర కళా క్షేత్రం నిర్వహిస్తున్న సిద్ధేంద్ర నాట్యకళాశాల. దీనిని 1960 డిశంబరులో అకాడమీ ప్రారంభించింది.

సదస్సులో చదివినవ్యాసములుకూచిపూడి నాట్య సదస్సు ప్రత్యేక సంచిక పేరుతో ప్రచురింపబడినది.

జానప గేయములు

రాష్ట్రంలో వివిధ ప్రాంతములలోని జానపద గేయములను సేకరించి, ముందు తరములవారి ప్రయోజనార్థం భద్రపరచాలని అకాడమీ సంకల్పించినది డాక్టర్ బి. రామరాజు, శ్రీతూమాటి గోణప్ప, శ్రీ వేదుమూరి గాంగాధరం గార్ల సహకారంతో అకాడమీ జానపద గేయములను సేకరించి ప్రచురించినది.

కళాకారులకు సహాయం

నృత్య నాట్య, సంగీత కళారంగములకు సేవచేసి వృద్ధాప్యమున ఆర్థికముగా నిస్సహాయ స్థితిలోనున్న కళాకారులకు సహాయము కల్పించవలెనని అకాడమీ 1959లో తలపెట్టింది. తొలుత ఒక్కొక్క కళాకారునకు నెలకు 25 రూపాయల సహాయము అందించింది. నెలసరి భత్యము ప్రస్తుతము 40 రూపాయలకు పెంచింది. ప్రస్తుతము 25 మంది కళాకారులకు అకాడమీ ఈ విధముగా సహాయమును అందిస్తున్నది.

ఇంకా ఎందరో కళాకారులు నిస్సహాయ స్థితిలో నున్నారు. వారికికూడ సహాయము అందజేయాలని అకాడమీ 1967లోనిస్సహాయకళాకారులసహాయ నిధిని ప్రారంభించి ది. రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ రాఫిల్ టికెట్ల అమ్మకంలో పాల్గొనడం ద్వారా 5 500 రూపాయలను సేకరించినది కొన్ని లక్షలనిధి ఏర్పరచి, దానిపై వచ్చు ఆదాయాన్ని నిస్సహాయ కళాకారులకు నెలసరి భత్యరూపంగాసహాయము చేయవలెనన్నది అకాడమీ ధ్యేయము.

గురుకులము

కర్నాటక సంగీతం శాస్త్రీయ నృత్యం ఉన్నత ప్రమాణాలను పరిరక్షించడానికి గాను సంప్రదాయ సిద్ధమైన గురుకుల పద్ధతిలో సంగీత శిక్షణకు అవకాశములు కల్పించడం అవసరమని అకాడమీ భావించింది. 1959 అక్టోబర్ లో ఈ పద్ధతిని గుంటూరులో ఒకటి, విజయవాడలో ఒకటి- రెండు గురుకులములను అకాడమీ ప్రారంభించింది. ప్రస్తుతం అకాడమీ నెల్లూరులో ఒక గాత్ర సంగీత గురుకులం, చిలకలూరిపేటలో నాదస్వర గురుకులం. కాకినాడ పల్లిగూడెంలో డోలు గురుకులం, విశాఖపట్టణంలో వీణ గురుకులం,విజయనగరంలో భాగవత నాట్యసంప్రదాయ కళలో శిక్షణ నివ్వడానికి భాగవతగురుకులం, హైదరాబాదులో కూచిపూడి గురుకులం నిర్వహిస్తున్నది.

కర్నాటక సంగీత సదస్సు

1960 ఫిబ్రవరి 25నుండి 28 వరకు నాలుగు రోజులపాటు అకాడమీ,కర్నాటకు సంగీత సదస్సుమహైదరాబాదులో నిర్వహించింది. శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మగారు సదస్సుకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భమున సంగీత కచేరీలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

సదస్సు విశేషములతోను, అచట చదివిన వ్యాసములతోను కర్నాటక సంగీత సదస్సు సంచికను అకాడమీ ప్రచురించినది.

విశిష్ట సభ్యత్వము

నృత్య, సంగీత, నాటక, చలనచిత్ర రంగములలో గణనీయమైన కృషిచేసిన వారిని అకాడమీ విశిష్ట సభ్యత్వముతో సన్మానించినది. సన్మానితులైన వారి పేర్లు:-

సంగీతం:- శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్లై శ్రీ బాపూరావు హైదరాబాద్ శ్రీ చింతపల్లి వెంకటరావు వెంగుళూరు

నృత్యం:- శ్రీ ముట్నూరి సూర్యనారాయణశాస్త్రి చీపురుపల్లి శ్రీమతి చిత్తజల్లు చివవెంకటరత్నం మారంపల్లి.

నాటకం:- శ్రీస్థానం నరసింహారావు శ్రీ బందా కనకలింగేశ్వరరావు శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు

చలనచిత్రరంగం:- శ్రీ ఎన్.రెడ్డి శ్రీమతి పసుపులేటికన్నాంబ శ్రీలింగి వెంకటరామయ్య శ్రీ చిత్తూరు నాగయ్య

నాటక సదస్సు

1960 డిశంబరు 12 నుండి15వరకు అకాడమీ నాటక సదస్సునిర్వహించినది శ్రీ స్థానం నరసింహారావు గారు సదస్సుకు అధ్యక్షత వహించారు. శ్రీ ఆహింద్రచౌదరి ప్రారంభోత్సవం జరిపారు. కళగురించి మొత్తం 19 వ్యాసములు చదువబడినవి, ఈ వ్యాసములతోను, సదస్సు విశేషాలతోను నాటక సదస్సు సంచిక ఒకదానిని అకాడమీ ప్రచురించినది.

1962 ఫిబ్రవరి 4, 5, 6 తేదీలలో అకాడమీ హిందుస్థానీ శాస్త్రీయ సంగీత సదస్సును ఏర్పాటుచేసింది. డాక్టర్ ఎన్. ఎస్. రతంజంకర్ సదస్సుకు అధ్యక్షత వహించారు. సదస్సు సందర్భంలో హిందుస్థానీ సంగీత కచేరీలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రతంజంకర్‌ను అకాడమీ "గాన కళా ప్రపూర్ణ" బిరుదముతో సన్మానించినది.

సదస్సులో చదివిన వ్యాసములను, "హిందుస్థానీ ఉత్సవ సదస్సు సంచిక" అను పేరుతో ప్రచురించటం జరిగింది.

నాటక కళలో శిక్షణనిచ్చే విద్యాలయములను ప్రోత్సహించాలన్నది అకాడమీలక్ష్యాలలోఒకటి. ఈలక్ష్యముతోనే హైదరాబాదు నందలి నాట్యవిద్యాలయమునకు తోడ్పడుచున్నది. కోస్తా జిల్లాలకు, రాయలసీమకు విజయవాడలోను, అనంతపురంలోను నాటక విద్యాలయములను స్థాపించి, నిర్వహించడానికి అకాడమీ ఆర్థికసహాయం చేయుచున్నది.

నాట్యకళ

సంగీత, నాట్య, నృత్య కళావిజ్ఞానమును ప్రచారము చేయడానికిగాను అకాడమీ 1968లో "నాట్యకళ" అనే పత్రికను ప్రారంభించినది. "నాట్యకళ" పత్రికకు 30-9-1968న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు ఆర్థిక మంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. త్రైమాస పత్రికగా ఆరంభింపబడిన ఈ పత్రిక 1965 నుండి మాసపత్రికగా ప్రచురితమగుచున్నది. ఆయా కళలపై ప్రామాణిక వ్యాసములను ప్రకటించడమేకాక అకాడమీప్రచురించతలపెట్టిన గ్రంథములను "నాట్యకళ" దాని వాహికగాను తెలువరిస్తున్నది.

1968 మే 8 నుండి పది వరకు ప్రసిద్ధ సంగీత కృతికర్త మహారాజా స్వాతితిరునాళ్ 150వ జయంత్యుత్సవమును అకాడమీ నిర్వహించినది. శ్రీ బి. రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భమున శ్రీ వి. మహాలింగం మొదలైన సంగీత విద్వాంసుల కచేరీలు ఏర్పాటుచేయబడినవి.

క్షేత్రయ్య ఉత్సవములు

1968 ఆగస్టు 16,17 తేదీలలో సుప్రసిద్ధ వాగ్గేయకారుడు శ్రీ క్షేత్రయ్య 300వజయంత్యుత్సవమును అకాడమీ నిర్వహించింది. అంతేకాక ఇట్టి ఉత్సవములు జరపడానికి గాను అకాడమీ ఐదు సంస్థలకుఆర్థిక సహాయం చేసింది.

హైదరాబాద్‌లో అకాడమీ నిర్వహించిన ఉత్సవములలో ఆచార్యవిస్సా అప్పారావు, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, శ్రీ నటరాజ రామకృష్ణ, శ్రీ జమ్మలమడక మాధవరామ శర్మ, క్షేత్రయ్య జీవిత విశేషములను, పద సాహిత్య విశిష్టతను తెలుపు వ్యాసములను చదివారు. శ్రీ నేదునూరి కృష్ణమూర్తి సంగీత కచేరీ, కుమారి నళిని కనకదుర్గ నాట్య ప్రదర్శనముఏర్పాటు చేయబడింది.

కాళిదాసనాట్య సమారోహ ప్రథమ బహుమతి

మధ్యప్రదేశ్ కళాపరిషత్తుప్రతిసంవత్సరం మహాకవి కాళిదాసు సంస్కృత రూపకముల ప్రదర్శనమున పోటీలు అఖిలభారత స్థాయిలో జరుపుతున్నది. 1961లో అకాడమీ విజయనగరానికి చెందిన సంపత్‌కుమార్ బృందమునకు జ్ఞాన శాకుంతలం ప్రదర్శన ఇవ్వడానికి పంపింది. ఈ బృందము మద్రాసు బృందము ప్రథమ బహుమతిని పంచుకొన్నవి.

1968లో శ్రీ నటరాజ రామకృష్ణ బృందమును అకాడమీ తరిపున పోటీలలో పాల్గొనుటకు పంపుట జరిగినది. ఈ బృందము ప్రదర్శించిన "కుమార సంభవము", నృత్య నాటికకు ప్రథమ బహుమతి లభించినది

1964 ఫిబ్రవరి 21నుండి 24 వరకు నాలుగురోజులు అకాడమీ, ఆంధ్రప్రదేశ్ సంగీత సకల సమాఖ్య సహకారముతో కర్నాటక సంగీతోత్సవ సదస్సును విజయవాడలో నిర్వహించినది.

1964 మార్చి 14 నుండి 17 వరకు అకాడమీ, రవీంద్ర భారతిలో కలసి అఖిల భారత నృత్యోత్సవం సదస్సును హైదరాబాదులో నిర్వహించినది దేశంనలు మూలల నుండి నాట్యకళావిదులు, పండితులు వచ్చి సదస్సులో పాల్గొని వివిధ భారతీయ నృత్యరీతుల గురించి వ్యాసములను చదివారు. కూచిపూడి, ఒడిస్సి, మణిపూరి, కథక్, భరతనాట్యం, కళాకళి నృత్యములను ఆయా ప్రాంతములనుండి వచ్చిన బృందములు ప్రదర్శనము లిచ్చినవి.

నాట్యోత్సవమునకు అధ్యక్షత వహించిన శ్రీ వేదాంతం రాఘవయ్య గారిని అకాడమీ "భరతకళాప్రపూర్ణ" బిరుదముతో సన్మానించినది.

హరికథా సప్తాహము

1964 డిశంబర్ 27 నుండి 1965 జనవరి రెండవ తేదీవరకు కాకినాడ పల్లిగూడెములో స్థానిక సంస్కృతీ కళా క్షేత్రము సహకారముతో అకాడమీ హరికథా సప్తాహమును—సదస్సును నిర్